లేబర్ కోడ్స్ అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్రంలో లేబర్ కోడ్స్‌ను అమలుచేయమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కాటేదాన్‌లోని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రజలపై, రైతు, కార్మికవర్గంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. కార్మికులు వందల ఏండ్లు పోరాటాలు చేసి సాధించుకున్న 29 చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్‌తోపాటు రూల్స్‌ను కూడా విడుదల చేసిందని తెలిపారు. ప్రజలందరిపై భారం పడే విధంగా విద్యుత్ సవరణ బిల్లు-2025ను తెచ్చిందని, గ్రామీణ ప్రాంతంలో ఉపాధికి గ్యారంటీ కల్పిస్తున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005 స్థానంలో వీబీజీఆర్ఏఎమ్‌జీ పథకాన్ని ప్రవేశపెట్టిందని విమర్శించారు. రైతుల నడ్డివిరిచేందుకు నూతన విత్తన బిల్లును సైతం తీసుకొచ్చిందన్నారు. మొత్తం ప్రభుత్వరంగాన్ని ప్రయివేటుపరం చేయడం, పబ్లిక్, ప్రయివేటు పార్టనర్‌షిప్ పేరుతో అన్ని రంగాల్లో కార్పొరేట్లకు ద్వారాలు తెరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని వ్యతిరేకిస్తూ.. గురువారం దేశవ్యాప్త సమ్మె చేపట్టినట్టు తెలిపారు. బీజేపీ తన నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే మరిన్ని పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్ అమలు చేయమని, కేరళలో సీపీఐ(ఎం) ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని గుర్తు చేశారు. అదే పద్ధతిలో రాష్ట్రంలో కూడా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు
రద్దయ్యే వరకు ఉద్యమం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదనీ, ఆ విధానాలను వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ హెచ్చరించాయి. మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయబోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘాలు సంయుక్త సమావేశాన్ని నిర్వహించాయి. రాష్ట్రంలో సార్వత్రిక సమ్మె అంచనాలకు మించి జరిగిందని ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల లక్షలాది మంది కార్మికులు, శ్రామికులు తమ అసంతృప్తినీ, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని వారు గుర్తు చేశారు. సమ్మెను జయప్రదం చేసిన అన్ని సంఘాలకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె ద్వారా కార్మికవర్గం, శ్రామికులు చేసిన హెచ్చరికను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఇప్పటికైనా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలను వారు ధిక్కరిస్తారని హెచ్చరించారు. 78 ఏండ్ల స్వాతంత్ర్య ఫలాలను ప్రజలకు అందించటానికి, దేశ ఆర్థిక స్వావలంబన, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి దీర్ఘకాలిక పోరాటాలకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అమెరికాతో మితృత్వం పేరుతో మోడీ భారతదేశాన్ని విధ్వంసం వైపు నడిపిస్తూ, లొంగుబాటు వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

దేశ ప్రజల్ని శత్రువుల్లా చూస్తున్నారనీ, అందుకే ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని అన్నారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు స్వతంత్రంగానూ, సంయుక్తంగానూ పోరాటాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించనున్నాయని తెలిపారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞా దినంగా జరపనున్నట్టు తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయబోమంటూ శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు ఆ లేబర్ కోడ్‌లను అమలు చేయాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ మాట్లాడుతూ రైతు విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టం- 2025 అమలు చేయటం వల్ల రాష్ట్రంలోని రైతాంగానికి కలిగే నష్టంతో పాటు యావత్ ప్రజలకు తీవ్ర హాని కలగనున్నదని తెలిపారు. దేశంలో అమలు జరుపుతున్న వ్యవసాయ విధానాల వల్ల వ్యవసాయ సంక్షోభం, ఆర్థిక సంక్షోభం పెరగనున్నదని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి 'వీబీ జీఆర్ఏఎమ్‌జీ' ని అమలు చేయటం వల్ల వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పన మరింత క్షీణిస్తుందని చెప్పారు.

నిజామాబాద్‌లో ఆరు చోట్ల కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

కామారెడ్డిలో హంగ్.. 'చేజ'క్కించుకునేందుకు యత్నాలు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 7 మున్సిపాల్టీలకు గాను 6 మున్సిపాలిటీలను కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసింది. చైర్మన్ సీటు గెలిచేందుకు అవసరమైన మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంది. అయితే కామారెడ్డిలో 49 స్థానాలకు గాను 19 గెలుపొందగా.. మ్యాజిక్ ఫిగర్‌కు 6 స్థానాల దూరంలో ఉంది. ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు గెలుపొందగా, బీఆర్ఎస్ 11, బీజేపీ 16 స్థానాలు గెలిచారు. చైర్మన్ సీటు పొందాలంటే ఓ పార్టీ మరో పార్టీ మద్దతు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పాటు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సైతం గతంతో పోలిస్తే సీట్ల సంఖ్య పెంచుకుంది. గత ఎన్నికల్లో 2 స్థానాలు గెలవగా.. ఈసారి 17 స్థానాలతో సత్తా చాటింది. నిజామాబాద్‌లో మేయర్ స్థానం, కామారెడ్డిలో చైర్మన్ స్థానం స్థానం పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

ఉమ్మడి నిజామాబాద్‌లో మొత్తం 238 స్థానాలకు గాను కాంగ్రెస్ 111 గెలుచుకోగా.. బీఆర్ఎస్ 32, బీజేపీ 58, ఎంఐఎం 28 స్థానాలు గెలుపొందాయి. మొత్తం ఫలితాల్లో 46 శాతం వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ మినహా.. బోధన్, భీంగల్, ఆర్మూర్‌లో మెజార్టీ స్థానాలు గెలుపొందింది. అదే విధంగా కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుందలో సైతం అత్యధిక స్థానాలు గెలుపొంది చైర్మన్ సీటు కైవసం చేసుకోనుంది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా, ఎంపీగా బీజేపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. కాంగ్రెస్ నుంచి మహేశ్‌కుమార్‌గౌడ్ టీపీసీసీ అధ్యక్షులుగా వ్యవహరించడంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. ఆది నుంచి భావించినట్టు బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం మధ్య త్రిముఖ పోరు నెలకొంది. బీఆర్ఎస్ నాలుగైదు డివిజన్‌లలో తీవ్ర పోటీ ఇచ్చినా మిగతా డివిజన్‌లలో మాత్రం తేలిపోయింది. అయితే బీజేపీ 28 స్థానాలు గెలుపొందగా, కాంగ్రెస్ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ ఒక స్థానంలో గెలుపొందాయి.

ఆదిలాబాద్‌లో విభిన్న తీర్పు

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలు విభిన్న తీర్పు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని 10 మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌లలో ఒక కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. మిగతా ఏడు మున్సిపాలిటీల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఏ పార్టీకీ అధిక స్థానాలు లభించలేదు.

బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో సైతం బీజేపీ సత్తా చాటుకోలేకపోయింది. మంచిర్యాల నియోజకవర్గంలో మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేసింది. చెన్నూర్ నియోజకవర్గంలోని చెన్నూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం కాగా క్యాత్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు స్థానాలు కైవసం చేసుకుంది. బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హంగ్ ఏర్పడింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 10 మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ పరిధిలోని 268 వార్డులు, 60 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించగా నిర్మల్, చెన్నూర్, లక్షెట్టిపేట, మంచిర్యాల కార్పొరేషన్ హస్తగతం చేసుకుంది. ఇతర ఏడు మున్సిపాలిటీల్లో పట్టణ ప్రజలు విభిన్న తీర్పును ఇచ్చారు. ఏ పార్టీకి అత్యధిక స్థానాలు రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. మంచిర్యాల కార్పొరేషన్‌లో 60 డివిజన్‌లు ఉండగా 44 డివిజన్లలో కాంగ్రెస్ గెలుపొందగా 8 బీఆర్ఎస్ 5 బీజేపీ, 3 ఇతరులు గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ మొదటి ఆరిగా మంచిర్యాల కార్పొరేషన్‌ను కైవసం చేసుకుంది.

క్యాతన్‌పల్లిలో బీఆర్ఎస్, సీపీఐ హవా

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా 7 కాంగ్రెస్, 10 బీఆర్ఎస్ గెలుపొందింది. కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో 4 వార్డులు సీపీఐ గెలుపొందడంతో బీఆర్ఎస్, సీపీఐ కలిసి మున్సిపల్‌పై జెండా ఎగుర వేయనున్నాయి.

నిర్మల్ జిల్లా బీజేపీ ఎమ్మెల్యే ఉన్న ముధోల్ నియోజకవర్గంలోని భైంసా మున్సిపాలిటీలో 26 వార్డులకు గాను కాంగ్రెస్ ఒకే స్థానానికి పరిమితం కాగా బీజేపీ 6 స్థానాలు కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ కనుమరుగైంది. అత్యధికంగా ఎంఐఎం 12 స్థానాలు గెలుపొందగా 7 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు ఘన విజయం సాధించారు.

నిజామాబాద్ కార్పొరేషన్‌లో పుంజుకున్న కాంగ్రెస్

2 నుంచి 18కి పెరిగిన సీట్లు చతికిలపడిన బీఆర్ఎస్.. ఒక్క సీటుకే పరిమితం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమరం.. రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సొంత జిల్లా కావడంతో పాటు ఇక్కడ బీజేపీ బలంగా ఉండటంతో ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. 22 ఏండ్లుగా అర్బన్‌లో ప్రాతినిధ్యం లేకుండా ఉన్న కాంగ్రెస్.. తన స్థానాలను 2 నుంచి 18కి పెంచుకుంది. బీఆర్ఎస్ పార్టీ చతికిల పడింది. గతంలో 16 స్థానాల్లో గెలుపొందగా ఈసారి ఒక్క స్థానానికే పరిమితం అయ్యింది. కాగా బీజేపీ గత ఎన్నికల్లో పొందిన స్థానాలను కాపాడుకుంది. 28 డివిజన్‌లు గెలిచి కార్పొరేషన్‌లో అతిపెద్ద పార్టీగా అవతరించింది. మైనార్టీ ఏరియాల్లో ఎంఐఎం తన ప్రభావం చూపుకుంది. 14 స్థానాల్లో గెలుపొందింది. నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో 22 ఏండ్లుగా కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యమే లేదు. దీని ప్రభావం మున్సిపల్ ఎన్నికల్లో పడుతూ వచ్చింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. వీటిల్లో కాంగ్రెస్ పార్టీ 17, బీజేపీ 28, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 స్థానం కైవసం చేసుకున్నాయి. మేయర్ స్థానానికి అవసరమైన మెజార్టీ ఏ పార్టీకి రాలేదు. దాంతో ఎంఐఎం కింగ్ మేకర్ అయ్యింది. అయితే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఏరియాలతో పాటు మెజార్టీ కాలనీల్లో తన ప్రాబల్యం పెంచుకుంది. కాగా, మేయర్ స్థానం కోసం ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. దాంతో ఎంఐఎం మద్దతు కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ రెండు పార్టీలు కలిస్తే మ్యాజిక్ ఫిగర్ 31కి చేరుకోనుంది. అదే విధంగా బీజేపీకి ఇక్కడ 5 ఎక్స్‌అఫిషియో ఓట్లు ఉన్నాయి. కాగా కాంగ్రెస్‌కు రూరల్ ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఇక్కడే ఎక్స్‌అఫిషియోగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. అవసరమైన ఓ రాజ్యసభ ఎంపీని దించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు సమాచారం.

PRATHIMA INSTITUTE OF MEDICAL SCIENCES
(Recognized by NMC/Govt. of India). Affiliated to KNR UHS, WARANGAL, TELANGANA.
NAGUNUR ROAD, KARIMNAGAR – 505 415. TELANGANA
Tel: 0878-2216666 /555

Applications are invited in prescribed form for MQ3 Quota as per KNR University guidelines and as per rules and regulations of Institution. The Candidates are requested to submit their application for the respective (MD/MS) Clinical and Non Clinical Post Graduate Degree Courses for the academic year 2025-2026 to the Institution on or before 16.02.2026 during office hours 10.00am to 4.00pm. After scrutiny of the applications, the candidates will recommend to the KNR University of Health Sciences, Warangal for selection of MQ3 Quota seats.

Sd/- DEAN
Date: 13-02-2026 Prathima Institute of Medical Sciences

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యాండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, ఘాన బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, దాని ఇన్‌కార్పొరేషన్ తేది: 13.11.2022 ద్వారా, ఒక కంపెనీగా ఇన్‌కార్పొరేటెడ్ అయి ఇండియన్ కంపెనీల చట్టం 1956 క్రింద కార్పొరేట్ బాడీగా రిజిస్టరై దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్,ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యాండీ, చెన్నై-600032 & దీని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు: 6వ అంతస్తు, (లెవల్ 2), బిల్డింగ్ నం.క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, ఘాన బెలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నేవి ముంబయి-400710 వద్ద కలిగియుండి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచయబడినవి. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **12 ఫిబ్రవరి, 2026 న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**

రుణగ్రహీత పేరు& చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు
1) జుట్టు కిషన్ తండ్రి మల్లయ్య, వయసు: 35 సం॥లు, వృత్తి: వ్యాపారం (మెసర్స్ శంకర్ కృప ట్రాన్స్‌పోర్ట్), ఇ.నం.2-28, ఆసిఫ్‌నగర్, కరీంనగర్, సెల్:9676702556, **(2) జుట్టు స్వాతి భర్త కిషన్,** వయసు: 29 సం॥లు, ఇ.నం.2-28, ఆసిఫ్‌నగర్, కరీంనగర్, సెల్:8074417414, **(3) జుట్టు పుష్పాల భర్త మల్లయ్య,** వయసు: 58 సం॥లు, వృత్తి: గృహిణి, ఇ.నం.2-28, ఆసిఫ్‌నగర్, కరీంనగర్, సెల్:9000799959, **మరియు: జుట్టు పుష్పాల భర్త మల్లయ్య,** వయసు: 58 సం॥లు, వృత్తి: గృహిణి, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, & సబ్-డిస్ట్రిక్ట్ పరిధిలో కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలం, ఆరెపల్లి రెవెన్యూ గ్రామం యొక్క , తీగలగుట్టపల్లి గ్రామం & గ్రామపంచాయతి వద్దగల సర్వే నం.254 లో 271.72చ.గ.లు లేదా 228.00చ.మీ.ల విస్తీర్ణంతో, ఒపెన్ ప్లాట్ నం.17. **(4) పోకల రాజేందర్ తండ్రి ఓదయ్య,** వయసు: 33 సం॥లు, ఇ.నం.9-3-23, గోదంగడ్డ, కరీంనగర్, సెల్: 9000519476.	రూ.42,15,777/- (రూపాయలు నలభై రెండు లక్షల పదిహేను వేల ఏడు వందల డెబ్బై ఏడు మాత్రమే)

టెఎంఎన్‌జి2టిఎఫ్1804300025-స్థిరాస్తి వివరణ: ఆస్తి యజమాని పేరు: **జుట్టు పుష్పాల,** తాకట్టు డీడ్ తేది: **09.05.2018,** కరీంనగర్ (ఆర్.ఓ) వద్ద సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయం ఫైల్ పై రిజిస్టర్డు డాక్యుమెంట్ నం.**5107/2018.**
స్థిరాస్తి యొక్క షెడ్యూలు: కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్& సబ్-డిస్ట్రిక్ట్ పరిధిలో & కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలం, ఆరెపల్లి రెవెన్యూ గ్రామం యొక్క తీగలగుట్టపల్లి గ్రామం& గ్రామపంచాయతి వద్దగల సర్వే నం.254 లో 271.72చ.గ.లు లేదా 228.00చ.మీ.ల విస్తీర్ణంతో ఒపెన్ ప్లాట్ నం.17. **సరిహద్దులు: తూర్పు:** ఎం. కొమురయ్య ల్యాండ్, **పడమర:** 30అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.16, **దక్షిణం:** ప్లాట్ నం.18, ప్రస్తుతం ఇ.నం.4-69/629/20 ఎండి జానిమియా.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, **ఎస్ఎఫ్ఎల్** యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధ **లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారు** మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత **ఎస్ఎఫ్ఎల్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న స్థిరాస్తిని అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: కరీంనగర్, తేది: 13.02.2026 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: లెవల్-3, వాఫ్ఫాహౌస్ టవర్స్, తర్డ్ వింగ్ సి-2 బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, (బంద్రా తర్డ్), ముంబయి-400051; టెలి: 022 4241 0400, 022 4060 3100; వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచి ఆఫీసు చిరునామా: ఇ.నం.2-10-1460, హౌస్ లైన్ టవర్స్, జగిత్యాల రోడ్, జ్యోతినగర్, కరీంనగర్.

అమ్మకంకు సంబంధించి రుణగ్రహీతకు సమాచార ప్రకటన (30 రోజుల ప్రకటన) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6).

టు:
రుణగ్రహీతలు/ హామీదారుల వివరాలు: 1) రుణగ్రహీత: యెడ్ల శంకర్ తండ్రి రాజలింగం, వయసు: సుమారు 49 సం॥లు, వృత్తి: సర్వీస్ (సువర్చాల గ్రానైట్స్), నివాసం: ఇ.నం.3-390/1, సుభాష్ రోడ్, ఎసిసి, మంచిర్యాల, ఆదిలాబాద్, సెల్: 8008250008, పిన్‌కోడ్: 504208. మరియు: **యెడ్ల శంకర్ తండ్రి రాజలింగం,** వయసు: 49 సం॥లు, మంచిర్యాల సర్వే నం.301/8లో విస్తీర్ణం 1179.42చ.గ.లు లేదా 986.13చ.మీ.ల విస్తీర్ణంతో నిర్మించిన రేకుల షెడ్డు. **(రుణగ్రహీత). (2) యెడ్ల లలిత భర్త శంకర్,** వయసు: 3-390/1, సుభాష్ రోడ్, ఎసిసి, మంచిర్యాల, ఆదిలాబాద్, సెల్: 8309917132, పిన్‌కోడ్: 504208 **(సహ-రుణగ్రహీత/ హామీదారు) (3) అన్నం ప్రకాశ్ తండ్రి లక్ష్మయ్య,** వయసు: 49 సం॥లు, వృత్తి: వ్యాపారం (సువర్చల గ్రానైట్), ఇ.నం.10-1-603, సంతోషినగర్, కరీంనగర్, సెల్: 9848043136,పిన్‌కోడ్: 505001 **(హామీదారు).**
విషయం: ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు గల బకాయిల రియలైజేషన్ కొరకు **టెఎంఎన్‌జి2టిఎఫ్2102010001 & టెఎంఎన్‌జి2టిఎఫ్211280007** ఖాతాలో **యెడ్ల శంకర్ (రుణగ్రహీత/ హామీదారు)**కు చెందిన ఆస్తి అమ్మకం.
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కరీంనగర్-2-(బ్రాంచి), ది సెక్యూర్డ్ క్రెడిటర్, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది: **17.07.2024** నాటి డిమాండ్ నోటీసు జారీకారణంగా, దానిలో సూచించిన కాలవ్యవధిలోగా **రూ. 65,58,976/- (రూపాయలు అరవై ఐదు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

క్ర.సం.	అగ్రిమెంట్ నం.	నోటీసు మొత్తాలు
1	KMNG2TF2211280007	47,66,736/-
2	KMNG2TF2102010001	17,92,240/-
	మొత్తం	65,58,976/-

నిర్ణీత సమయంలోగా సదరు నోటీసుకు మీరు స్పందించక చెల్లించుటలో విఫలం చెందియున్నందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తిని అధీకృత అధికారి **08.10.2024న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** మరియు తరువాత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, ఆస్తిని **21.01.2026న భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.** సెక్యూర్డ్ అసెట్‌ను స్వాధీనంచేసుకున్నప్పటికీ, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బాకీయున్న మొత్తాలను చెల్లించలేదు. ఇట్టి పరిస్థితుల్లో, ఈ ప్రకటన స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ పేర్కొనబడిన ఆస్తిని ఆన్‌లైన్ విధానంలో విక్రయించుటకు ఆవశ్యకత ఏర్పడింది. ఇ-వేలం తేది& సమయంతోపాటు ఆస్తి యొక్క రిజర్వు ధరతో మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, దేనిలోనైతే ఇ-వేలం నిర్వహించబడుటను మీకు విడిగా తెలియజేయబడుతుంది.
కావున, ఒకవేళ మీరు అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే వెచ్చించిన వ్యయాలు, తగిన వడ్డీ, ఖర్చులు, చార్జీలుతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బాకీయున్న మొత్తాలను చెల్లించినట్లైతే, ఆస్తి అమ్మకం కొరకు ఏదేని తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(8)లో చూపిన మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూలు:
దిగువ పత్రం నం. ఆధారంగా యెడ్ల శంకర్ యొక్క స్థిరాస్తి వివరణ

క్ర.సం.	అగ్రిమెంట్ నం.	సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు	పత్రం నం.	రిజిస్ట్రేషన్ తేది
1